ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజా ప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దినపత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :249 గురువారం జూలై 2 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# భద్రాచలంలో... మద్యం సిండికేట్ బట్టబయలు...




మనప్రజాప్రతినిధి//భద్రాచలం: ఎం.ఆర్.పి. పై రూపాయలు.30 అదనంగా వసూళ్లు రోజుకు రూ.7.5 ఏడున్నార లక్షల అక్రమ లావాదేవీలు జరుపుతున్నారు బెల్ట్ షాపులకు అక్రమ సరఫరా - కలెక్టర్ కు ఫిర్యాదు భద్రాచలం పట్టణంలో ప్రభుత్వ అనుమతి కలిగిన మద్యం దుకాణాల యజమానులు సిండికేట్ గా ఏర్పడి రోజుకు రూ.7.5 లక్షల అక్రమ లావాదేవీలు సాగిస్తున్నారని సంచలన ఆరోపణలు చ్చాయి.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ కు షేక్ అజీమ్ పిర్యాదు చేశారు.ఫిర్యాదు ప్రకారం వైన్స్ షాపుల యజమానులు కుమ్మక్కై సిండికేట్ ఏర్పర్చుకున్నారు. ప్రభుత్వ ఎం.ఆర్.పి. ధరకు



అమ్మకుండా ప్రతి క్వార్టర్ పై కనీసం రూపాయలు.30 అదనంగా వసూలు చేస్తున్నారు. ఈ సొమ్ముతో ప్రత్యేక "సెట్లు" ఓపెన్ చేసి, అనుమతి లేని బెల్ట్ షాపులకు అక్రమంగా సరఫరా చేస్తున్నారని ఆరోపించారు.పట్టణ పరిధిలో రోజుకు సుమారు 250 బెల్ట్ షాపులు, ఒక్కో షాపు 100 క్వార్టర్లు అమ్ముతుందని లెక్క వేస్తే, రోజుకు రూ.7,50,000, నెలకు 2 కోట్ల రూపాయలకు పైగా అక్రమ సొమ్ము చేతులు మారుతోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇది సాధారణ ఉల్లంఘన కాదని, వ్యవస్థీకృత అక్రమ వాణిజ్యం అని తెలిపారు.ఇంత పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నా ఎక్సైజ్ అధికారుల అండ, నిర్లక్ష్యం లేకుండా సాధ్యం కాదని ఫిర్యాదుదారు ఆరోపించారు. గత 3 సంవత్సరాల తనిఖీలు, కేసులు, జరిమానాల వివరాలు పరిశీలించాలని కోరారు.విద్యా సంస్థలు, దేవాలయాలు, హాస్పిటల్స్ సమీపంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని, దీనివల్ల విద్యార్థులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విజిలెన్స్ ,ఎన్ఫోర్స్మెంట్ శాఖ ద్వారా స్వతంత్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం జిల్లా భద్రాచలం ప్రజలు కోరుతున్నారు

